నారాయణపేటలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వెల్లివిరిసిన సోదరభావం

- భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ జుహా
- కిటకిటలాడిన మసీదులు, ఈద్గా మైదానాలు
- మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన పండుగ
- ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల వ్యాప్తంగా ముస్లింలంతా బక్రీద్ (ఈద్ ఉల్ జుహా) పండుగను భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచే ముస్లింలు మసీదులు, ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. పేదలకు ఉన్నంతలో దానధర్మాలు చేశారు. మసీదులు, ఈద్గా మైదానాల్లో జనం పోటెత్తడంతో అధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. పలువురు మతపెద్దలు పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. పర్వదినం సందర్భంగా బంధువులు, స్నేహితులకు సీర్ కుర్మా (పాయసం) అందజేశారు. విందు భోజనాలను ఆరగించారు. మహబూబ్‌నగర్, హన్వాడ, గండీడ్, కోయిలకొండ, మహ్మదాబాద్, జడ్చర్ల, నవాబ్‌పేట, రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్, దేవరకద్ర, అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్, నారాయణపేట, కృష్ణ, కొకుంట్ల, చిన్న చింతకుంట, మహ్మదాబాద్, ఊట్కూర్, మక్తల్ మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాల్లో చిన్నాపెద్ద తేడా లేకుండా కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా ఈద్గాల వద్దకు చేరుకున్నారు. ప్రార్థనల అనంతరం ముస్లింలకు వివిధ రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలకు ఎమ్మెల్యే పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఊట్కూరు మండల కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై ముస్లింలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. భూత్పూర్ మండలంలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు మురళీధర్‌గౌడ్, సురేశ్, రాములు, ప్రేమ్‌కుమార్, నవీన్‌గౌడ్, నర్సింహులు, గ్రామస్తులు ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బువ్వమ్మ దర్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. డీఎస్పీ లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఈద్గా వద్ద బందోబస్తును పర్యవేక్షించారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 7

మక్తల్ : ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీఐ రామ్‌లాల్

జడ్చర్ల : బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్

భూత్పూర్ : మైనార్టీలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నారాయణపేట : పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

మహబూబ్‌నగర్‌లో బందోబస్తును పరిశీలిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూన్ 7 : జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలో బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ఈద్గా వద్ద ప్రార్థన అనంతరం ముస్లింలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని వానగుట్ట వద్ద గల ఈద్గావద్ద ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లును పరిశీలించారు. ముస్లింలు సముదాయంగా ప్రార్థనలు నిర్వహిస్తున్న సందర్భంలో అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు భద్రతా చర్యలను ఆమె సమీక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు అప్పయ్య, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేత మృతికి సంతాపం

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్, జూన్ 7 : మండలంలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రాజేందర్ రెడ్డి (53) శనివారం గుండెపోటుతో మరణించారు. ఆయన మృతికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సతీమణి చిట్టెం సుచరిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాజేందర్‌రెడ్డి పార్టీ అభివృద్ధిలో ఆయన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే అన్నారు. సీనియర్ నాయకుడి మృతికి సంతాపం ప్రకటించిన ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామానికి చేరుకొని మృతిని సోదరుడు మాజీ ఎంపీపీ వెంకట్రామ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య లక్ష్మి, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. స్వగ్రామంలో నిర్వహించిన రాజేందర్‌రెడ్డి అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే దంపతులతోపాటు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రాజుల ఆశిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సూర్య ప్రకాశ్‌రెడ్డి, అరవింద్‌కుమార్, రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నర్సింహాగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ రాష్ట్ర కార్యదర్శి శివన్నగౌడ్, నాయకులు ఉన్నారు.

సింగిల్‌విండో చైర్మన్‌కు పరామర్శ

సుదర్శన్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల, జూన్ 7: జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన బాదేపల్లి సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్ తండ్రి ఆంజనేయులుగౌడ్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ శనివారం సుదర్శన్‌గౌడ్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తాను అండగా ఉంటానని సుదర్శన్‌గౌడ్‌కు మనోధైర్యం ఇచ్చాడు. ఆయన వెంట పర్వేది, నాయకులు ఉన్నారు.

పేదల సంక్షేమానికి పని చేస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

హన్వాడ, జూన్ 7 : పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం పని చేస్తానన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రామన్నపల్లి, వేపూర్, లింగన్నపల్లి, గొండ్యాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన ప్రతిఒక్కరూ త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు మహేందర్, నవనీత, తాసీల్దార్ కిష్టానాయక్, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

నారాయణపేట టౌన్, జూన్ 7: డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు ఈనెల 9లోపు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత శనివారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని విద్యార్థులు ఫేస్ 2లో దర ఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై జనార్దన్

నవాబ్‌పేట, జూన్ 7 : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సైబర్ నేరాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఏఎస్సై జనార్దన్ హాజరై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత, బ్యాంకు ఖాతాల వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని చెప్పారు. లాటరీ తగిలిందని, లేక ఇతర బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని..చెప్పి మోసం చేస్తారని వివరించారు. బర్రెలు, గొర్రెలు ఇస్తామని మోసపు మాటలు చెప్పి డబ్బులు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సత్యం, సిబ్బంది ఉన్నారు.

జిల్లా అభివృద్ధికి
సీనియర్ సిటిజన్ల సేవలు

మహబూబ్‌నగర్, కలెక్టరేట్, జూన్ 7 : జిల్లా అభివృద్ధికి సీనియర్ సిటిజన్ల సేవలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన మహబూబ్‌నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం కార్యవర్గ సభ్యులను శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్‌నగర్ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో ఫస్ట్ నిలిపేందుకు మీ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగభూషణం, ఉపాధ్యక్షుడు రాజసింహుడు, సంయుక్త కార్యదర్శి గంగాధర్, సభ్యులు రాములు, నాగభూషణం పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

బాలానగర్, జూన్ 7 : మతిస్థిమితం లేకపోవడంతో కారణంగా ఓ మహిళ వాగులో ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం బాలానగర్ మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. పోలీసు స్టేషన్ పరిధిలోని గుండేడు గ్రామానికి చెందిన పెద్ద శంకరమ్మ(47) శుక్రవారం మధ్యాహ్నం 1:30గంటల ప్రాంతంలో శంషాబాద్‌లో ఉన్న తన అక్క లలిత వద్దకు వెళ్లివస్తానని ఇంట్లో చెప్పి వెళ్లింది. శనివారం ఉదయం బాలానగర్ సమీపంలోని దుందుభి వాగులో ఆమె మృతదేహాన్ని గుర్తించిన పాదచారులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన శవ పరీక్ష కోసం మృతదేహాన్ని జడ్చర్ల దవాఖానకు తరలించారు. గుండేడు గ్రామానికి చెందిన పెంటయ్య మొదటి భార్య, ఆమె ఇద్దరు కుమార్తెలు చనిపోవడంతో రాఘవాపూర్ గ్రామానికి చెందిన శంకరమ్మను 17 ఏళ్ల కిందట రెండో వివాహం చేసుకున్నాడు. శంకరమ్మకు కలిగిన ఇద్దరు కుమారులు చనిపోవడంతో మతిస్థిమితం కోల్పోయిన ఆమె ఈ ఆఘాయిత్యానికి పాల్పడిందని ఆమె భర్త పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పిడుగుపడి ఎద్దుమృతి

జడ్చర్ల, జూన్ 7 : మండలంలోని తుపుడగడ్డతండాలో శనివారం పిడుగుపడి ఎద్దు మృతి చెందినట్లు మాజీ సర్పంచ్ రవి నాయక్ తెలిపారు. శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసిందని ఈ సమయంలో పిడుగుపాటుకు తండాకు చెందిన శంకర్‌నాయక్‌కు చెందిన ఎద్దు మృతి చెందింది. శంకర్‌నాయక్ తన ఎద్దులను వ్యవసాయ పొలం వద్ద కట్టిఉంచగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఎద్దువిలువ రూ.లక్షకుపైగా ఉంటుందన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

మూసాపేట(అడ్డాకుల), జూన్ 7 : అడ్డాకుల మండలంలోని గుడిబండ గ్రామంలో మట్టి తరలింపును గ్రామస్తులు అడ్డుకున్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా సెలవు ఉండడంతో కొంత మంది గ్రామంలోని కొండగుట్ట నుంచి హిటాచీ, ప్పర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని అధికారులు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. కానీ అధికారులు ఎవరూ రాకపోవడంతో గ్రామస్తులు కొండగుట్ట వద్దకు వెళ్లి మట్టి తరలింపును అడ్డుకున్నారు. వాహనాలను నిలిపి అక్కడి నుంచి పంపించారు. మట్టి తరలింపుపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసులు, దేవన్న, భరత్, కొండయ్య, ఆంజనేయులు ఉన్నారు.

కాలుష్యాన్ని విడుదల చేసే
ఫ్యాక్టరీలను మూసివేయాలి

మక్తల్, జూన్ 7 : కాలుష్యాన్ని విడుదల ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే మూసివేసి రైతులకు న్యాయం చేయాలని పుడమి ఫౌండేషన్ అధ్యక్షుడు జయ వెంకటపతి రాజు, ఉపాధ్యక్షుడు రవికుమార్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ పవన్, రాజేశ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలోని పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు పోరాటం చేస్తున్న తరుణంలో రైతులను ప్రభుత్వం నిర్బంధించి జైల్‌లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఫ్యాక్టరీతో వచ్చే రసాయనాలు చెరువులు, కుంటాలు, నదిలో వదిలేయడంతో ఆ రసాయన నీళ్లు తాగి జీవరాశులు, మను షులు అనారోగ్యాల బారిన పడి చనిపోవాల్సిన పరిస్థితి తలెత్తుతుందన్నారు. రైతులు అడ్డుకుంటుంటే ప్రభుత్వం రైతులను కాపాడాల్సింది పోయి, ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే యజమానులకు వత్తాసు పలుకుతూ రైతులను జైల్‌లో పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతుల పక్షాన ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్ట రాదని వార్త కథనాలు రాసినటువంటి జర్నలిస్టులపై ప్రభుత్వం కేసులు పెట్టడం న్యాయం కాదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి ఇలాంటి ఫార్మా కంపెనీలు, ఇథనాలకు అనుమతులు ఇవ్వకుండా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి జైల్లో పెట్టిన రైతులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

ముగిసిన వేసవి క్రీడాశిబిరం

నారాయణపేటరూరల్, జూన్ 7: మండల క్రేందంలోని జాజాపూర్‌లో 40 రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ క్రీడా వేసవి శిబిరం శనివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా క్రీడల అధికారి వెంకటేశ్‌శెట్టి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుదన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. క్రీడా పోటీలు నిర్వహించినప్పుడు విద్యార్థులు మంచి ప్రదర్శన కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కోచ్ రమేశ్, పీడీ సాయినాథ్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

బ్రీత్ అనలైజర్‌తో తనిఖీ చేస్తున్న ఏఎస్సై ఆంజనేయులు

నారాయణపేట, జూన్ 7: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఏఎస్సై ఆంజనేయులు అన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు చేపట్టారు. పలువురు వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీ చేసి ఐదు మందిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతోపాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.

ఇండ్ల మధ్యలో పాములు సయ్యాట

- భయాందోళనలో ప్రజలు

సయ్యాటలు ఆడుతున్న పాములు

మూసాపేట, జూన్ 7 : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో శనివారం రెండు పాములు సయ్యాటలు ఆడాయి. ఇండ్ల మధ్యలోకి పాములు వచ్చి గంటకుపైగా సయ్యాట ఆడుతూ ఉండడంతో కాలనీవాసులు పాములను చూసి భయాందోళనకు గురయ్యారు. కొంతమంది పాముల సయ్యాటను ఆసక్తిగా చూశారు.

ఉమ్మడి జిల్లాను ప్రయోగశాలగా మారుస్తున్నారు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 7 : ఉమ్మడి పాలమూర్ జిల్లాను ఇథనాల్ కంపెనీల పేరుతో ప్రయోగశాలలుగా మారుస్తున్నారని పాలమూర్ అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి శనివారం ప్రకటనలో ఆరోపించారు. గద్వాల్ జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని ప్రజలు కోరితే బౌన్సర్లతో వారిపై దాడిచేయడం హేమమైనచర్యని విమర్శించారు. 12 గ్రామాల రైతులు, ప్రజలు ఇథనాల్ కంపెనీ వద్దని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులును వేడుకున్న సరైన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన దీక్షా చేస్తున్న రైతుల శిబిరాన్ని సందర్శించిన అధికారులు, నాయకులు వారికి విశ్వాసం కల్పించేలా ఇక్కడ ఫ్యాక్టరీని రానివ్వామని చెప్పి అర్ధరాత్రి దొంగల్లా వచ్చి కంపెనీ నిర్మాణ పనులు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ ఫ్యాక్టరీ రాదని చెప్పిన నాయకులు రైతులపై దాడులు జరుగుతుంటే ఎందుకు స్పందించడంలేదని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో ఇథనాల్ కంపెనీలు ఎక్కడ ఏర్పాటు చేసినా రైతులు పోరాటాలు చేసి తిరగబడాలని పిలు పునిచ్చారు. రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

మక్తల్, జూన్ 7 : ప్రభుత్వ బడుల బలోపేతంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై విద్యార్థుల సంఖ్యను పెంపొందించే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహకరించాలని ఎంఈవో అనిల్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడీడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యా సమాచారం

గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 7 : సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్రద శనివారం ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ పిల్లలమర్రి సమీపంలోని టీజీ ఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ (మహిళ) డిగ్రీ కళాశాలలో 2025కు గానూ ఇంటర్మీడియట్ పాస్సై అభ్యర్థులు ఇందుకు అర్హులన్నారు. అర్హులైన అభ్యర్థులు వారి అప్లికేషన్లు నేరుగా కళాశాలలో ఈనెల 23వ తేదీ వరకు సమర్పించాలని కోరారు. దరఖాస్తు చేయడానికి పదో తరగతి మార్కులు మెమో, ఇంటర్మీడియట్ మెమో, టీసీ, బోనాఫైడ్, మార్చి 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ, కుల ధ్రువీకరణ, ఆధార్ జిరాక్స్, ఐదు పాస్‌పోర్టు సైజ్‌ఫొటోలు, బీఎస్సీ ఎంపీసీ, ఎంపీసీఎస్, బీఎస్సీ బీజెడ్‌సీ, బీఎస్సీ ఎంజెడ్‌సీ, ఎంఎస్‌సీఎస్, ఎంఎస్‌డీఎస్, బీకామ్, బీకామ్ బిజినెస్ అనాలాటిక్స్, బీఏ హెచ్‌ఈపీలో సీట్లు పొందవచ్చన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే 7995010679, 9490116872ను సంప్రదించాలన్నారు.

గిరిజన బాలికల గురుకులంలో
మిగులు సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 7 : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు) జడ్చర్ల(కోడ్గల్)నందు ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో మిగులు సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ రజని రాగలత శనివారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 15వ తేదీలోపు తమ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. సీఈసీలో 3 సీట్లు, ఎంఈసీలో 13 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇందుకు ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. మొదట వచ్చిన వారికి తొలి ప్రాధాన్యత (ఫస్ట్ కమ్ ఫస్ట్ సెర్వ్‌డ్) ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు జడ్చర్ల(కోడ్గల్) బాలికల టీజీటీడబ్ల్యూయూఆర్‌జేసీని నేరుగా సంప్రదించాలన్నారు. సందేహాల నివృత్తికి ఫోన్ నెంబర్ 8333925369ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సహాయ ఉపకరణాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టేట్, జూన్ 7 : ఉచితంగా ఉపకరణాల మంజూరుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ హైదరాబాద్ సహాయ సంచాలకులు శనివారం ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన దివ్యాంగులు https:tgobmms.cgg.gov.in పోర్టల్ ద్వారా ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ మహబూబ్‌నగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేయడానికి రిసెప్షనిస్ట్, హౌస్ కీపింగ్, వార్డు బాయ్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నిషియన్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cell: 9133211108
NT-MBNR

BUILDING CONSTRUCTION
★ Mahabubnagar పాత జిల్లాలో ఇండివిజువల్ ఇల్లు, హాస్పిటల్ బిల్డింగ్, కమర్షియల్ బిల్డింగ్ కట్టుకోవాలనుకునే వారికి మేము పూర్తిగా 100% క్వాలిటీతో మీ కలలను సాకారపరుస్తు అద్భుతంగా నిర్మించి ఇవ్వగలం. Brick & Bond Home Constructions. Contact Cell Nos : 7013510429, 9160069191.
NT-MBNR

FLAT FOR SALE
★ Mahabubnagar టౌన్లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK మరియు 3BHK Flats అమ్మకానికి కలవు. Ready to occupy, 90% హౌసింగ్ లోన్ ఫెసిలిటి, False Celling, లిఫ్ట్, జనరేటర్ మరియు 24 గంటలు CC కెమెరా సౌకర్యం కలదు. SS Constructions. Contact Cell Nos : 7013510429, 9441382770.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★ జడ్చర్ల ఐటీ & గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో హైదరాబాద్ - బెంగళూరు హైవేలో నివాస ప్లాట్లు మార్కెట్ ధర కంటే 20% తక్కువ. 11 లక్షల నుండి ప్రారంభమవుతుంది. కొన్ని ప్లాట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. కాల్ చేయండి: 9515032788.
NT-336382

FINANCE
★ Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★ AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748